క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



పెర్కిట్(ఆర్మూర్): మాక్లూర్ మండలానికి చెందిన ఎస్సీ కమ్యూనిటీ నాయకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రభుత్వ బడి పనుల పరిశీలన



మాక్లూర్: మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను గురువారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పరిశీలించారు. మాక్లూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవనానికి ప్రభుత్వం రూ: 4కోట్ల 70లక్షల నిధులు మంజూరు చేయగా, ఎమ్మెల్యే బిగాల, అతని సోదరుడు మహేష్‌గుప్తాలు ఒక కోటి రూపాయలు విరాళం ఇచ్చారు. పాఠశాల ప్రహరీ, ఇతర పనులకు మరో రూ: 50 లక్షలు ఇవ్వనున్నట్టు వారు వెల్లడించారు. గ్రామస్తులు మాజీ సర్పంచ్ రాజు, నర్సయ్య ఉన్నారు.

రోడ్లపై కేజ్‌వీల్ ట్రాక్టర్లు నడపొద్దు



నందిపేట్(ఆర్మూర్): కేజీవీల్ ట్రాక్టర్లు రోడ్లపై నడపొద్దని, నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు. ఈమేరకు మండలంలోని వన్నెల్ కే, సిద్దాపూర్, జోర్‌పూర్ గ్రామాలలో ఆయన అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎవరైనా రోడ్లపై కేజ్‌వీల్ ట్రాక్టర్ నడిపినట్లయితే 8712659758 నంబరుకు సమాచారం అందించాలని ఎస్ఐ పేర్కొన్నాడు.

వ్యవసాయ కూలీలకు కనీస వేతనం చెల్లించాలి



కమ్మర్‌పల్లి: వ్యవసాయ కూలీలకు దినసరి కనీస వేతనం రూ.600 చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అశోక్, బాలయ్య డిమాండ్ చేశారు. కమ్మర్‌పల్లిలో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయ రంగంలో అన్ని పనులు చేస్తూ చాలీచాలని వేతనాలతో కూలీలు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీలకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

నియామకం..

ఎడపల్లి(బోధన్): బీజేవైఎం బోధన్ నియోజకవర్గ కో కన్వీనర్‌గా మండలానికి చెందిన సూర్య కిరణ్‌ను నియమించినట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి తెలిపారు. నియామక పత్రాన్ని గురువారం సూర్య కిరణ్‌కు ఆయన అందజేశారు. నాయకులు శ్రీధర్, యోగేష్, కమలాకర్ తదితరులు ఉన్నారు.

మోర్తాడ్ విస్తారక్‌గా..



కమ్మర్‌పల్లి/మోర్తాడ్: మోర్తాడ్ మండలానికి బీజేపీ విస్తారక్‌గా తమిళనాడుకు చెందిన మోహన్‌జీ నియమితులయ్యారు. గు రువారం ఆయన మోర్తాడ్‌కు రాగా పార్టీ శ్రేణు లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జిలతో సమావేశమయ్యారు. ప్రధాని మోదీ నాయక త్వాన్ని బలపరుస్తూ తెలంగాణాలో అధికార మే లక్ష్యంగా గ్రామస్థాయిలో కార్యకర్తలు ఏ వి ధంగా పని చేయాలో దిశానిర్దేశం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు పుప్పాల నరేష్, నాయకులు జైడి గంగారెడ్డి, ప్రకాష్, భోగ దేవేందర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

రెంజల్(బోధన్): ధ్వంసమైన రోడ్లను బాగు చేయించాలని డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలో రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం రెండోరోజు కొనసాగాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు పనులను ప్రారంభించే వరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు. పార్టీలకు అతీతంగా చేపడుతున్న దీక్షలకు నాయకులు సహకరించాలని కోరారు.

నగరంలో ఇక్కట్లు ఎన్నో!

- పలు ప్రధాన ప్రాంతాల్లో పబ్లిక్ టాయ్‌లెట్స్ కరువు
- అవస్థలు పడుతున్న ప్రజలు



సిర్నాపల్లి గడీ ప్రాంతం



జెండా బాలాజీ ఆలయ ప్రాంతం

నిజామాబాద్‌నాగారం: నగరానికి వివిధ పనుల నిమిత్తం నిత్యం ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా వస్తుంటారు. కానీ వీరు అత్యవసర సమయంలో టాయ్‌లెట్, మరుగుదొడ్లకు వెళ్లాలంటే పబ్లిక్ టాయ్‌లెట్స్ అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని గోల్‌హనుమాన్, జెండాబాలాజీ ఆలయాలు, మహిళ పోలీస్ స్టేషన్, వాణిజ్య సంస్థలు, సిర్నాపల్లి గడీ ఇలా ఒకే ప్రాంతంలో ఉన్నాయి. దీంతో ఈ ప్రాంతాల్లో జన సంచారం నిత్యం రద్దీగా ఉంటుంది. ఈక్రమంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు అత్యవసరసమయంలో టాయ్‌లెట్, మరుగుదొడ్లకు వెళ్లాలంటే పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇదీ పరిస్థితి..

నగరంలోని గోల్‌హనుమాన్, జెండాబాలాజీ ఆలయాలకు భక్తులు దర్శనం కోసం వస్తుంటారు. ముఖ్యమైన పండుగ రోజుల్లో రద్దీ పెద్ద ఎత్తున ఉంటుంది. ఇక ఈప్రాంతంలోనే ఉన్న మహిళ పోలీస్‌స్టేషన్‌కు సైతం తాకిడి ఉంటుంది. కానీ ఈ ప్రాంతంలో ఎక్కడ కూడా పబ్లిక్ టాయ్‌లెట్స్, మరుగుదొడ్లు లేక ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ ప్రాంతంలో పబ్లిక్ టాయ్‌లెట్, మరుగుదొడ్లు నిర్మించాలని పర్యవరణ వేత్త డాక్టర్ సుధీర్‌సింగ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు పనిచేసిన కలెక్టర్లకు పలుమార్లు వినతులు సమర్పించారు. అయినా ఎవరూ కూడా సమస్యను పరిష్కరించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో పబ్లిక్ టాయ్‌లెట్స్ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

పబ్లిక్ టాయ్‌లెట్స్ నిర్మించాలి

నగరంలోని జెండా బాలాజీ ఆలయాలు, మహిళ పోలీస్‌స్టేషన్, సిర్నాపల్లి గడీలు ఒకే ప్రాంతలో ఉండటంతో జనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కానీ ఈ ప్రాంతంలో పబ్లిక్ టాయ్‌లెట్, మరుగుదొడ్లు లేవు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్, కమిషనర్ చొరవ తీసుకొని వెంటనే మరుగుదొడ్లు నిర్మించాలి.

– సుధీర్‌సింగ్, పర్యావరణ వేత్త, నిజామాబాద్

ఆలయాల్లో తొలి ఏకాదశి పూజలు





నగరంలోని దత్తాత్రేయ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా.. ధర్మారం(బి) గ్రామంలో..

నిజామాబాద్ సిటీ/డిచ్‌పల్లి/సిరికొండ: ఆలయాల్లో గురువారం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో గల ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. జిల్లా కేంద్రంలోని జెండా బాలాజీ మందిరం, గంగాస్థాన్ ఫేస్ 2లో గల ఉత్తర తిరుపతి ఆలయం, బ్రహ్మపురిలోని చక్రంగుడి ఆలయం, ఆర్యనగర్‌లోవేంకటేశ్వర ఆలయం, నర్సింగ్‌పల్లిలో ఇందూర్ తిరుమల ఆలయం, సుభాష్‌నగర్ రామాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నగరంలోని నాందేవ్‌వాడ విఠలేశ్వర్ ఆలయం, వినాయక్‌నగర్‌లోని దత్త ఆశ్రమంలో అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, కార్పొరేటర్లు ధర్మపురి, ఉమారాణి శ్రీనివాస్, మాదవి శ్రీధర్, కోవూరి జగన్, బొబ్బిలి మురళి, ఆర్ఎల్ నర్సింహ, కస్బా సంపత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే డిచ్‌పల్లి, సిరికొండ మండలాల్లోని వైష్ణవ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



జెండా బాలాజీ మందిరంలో భక్తుల సందడి



ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు

వే బిల్లు ఒకటి.. ట్రిప్పులు రెండు!

ఖలీల్‌వాడి: ధర్పల్లి మండల కేంద్రంలోని పెద్దవాగు నుంచి ఇసుక రవాణా అధికారికంగా నిర్వహిస్తున్నా, వే బిల్లలపై రెండు నుంచి మూడు ట్రిప్పులు తరలిస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో వే బిల్లుల పేరిట అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. బుధవారం ధర్పల్లి పెద్ద వాగు వద్ద 50 నుంచి 60 వరకు ట్రాక్టర్లు వచ్చి చేరాయి. అధికారులు మరి కొంత మంది లీడర్లు, తహసీల్దార్ సిబ్బందికి సత్సంబంధాలు ఉన్నవారికి ఎలాంటి వేబిల్లు లేకుండానే ట్రాక్టర్లులో ఇసుకను తరలించారు. కొందరు అదే గ్రామానికి చెందిన యువకులు తహసీల్దార్, అధికారులను పెద్దవాగు వద్ద నిలదీయడంతో అధికారులు వేబిల్లు చూసిన తర్వాత రశీదులు ఇచ్చి ట్రాక్టర్‌లో ఇసుకను తరలించారు. ఆన్‌లైన్ దరఖాస్తులో ట్రాక్టర్ నెంబర్ లేని వాటిలో కూడా ఇసుకను తరలిస్తున్నా తహసీల్దార్, సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. యువకులు గొడవకు దిగడంతో గంటలోపు ఇసుక తరలింపును తహసీల్దార్ అధికారులు నిలిపివేశారు. ఇసుక ట్రాక్టర్‌లు రోడ్డుపై స్పీడ్‌గా వెళుతున్న పోలీసులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై తహసీల్దార్ గంగసాగర్‌ను వివరణ కోరగా వేబిల్లు ప్రకారం ఇసుకను ఇస్తున్నామని, ఆన్‌లైన్ దరఖాస్తులో ట్రాక్టర్ వివరాలు లేని వాటిని పంపివేస్తున్నట్లు చెప్పారు. ఒక వేబిల్లుపై ఒక ట్రాక్టర్‌కు అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు.



ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తున్న దృశ్యం

కాల్పుల ఘటనపై విచారణ జరపాలి



సమావేశంలో మాట్లాడుతున్న దండి వెంకట్

ఖలీల్‌వాడి: భీం ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌పై ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన కాల్పుల ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గురువారం భీంఆర్మీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన హాజరై, మాట్లాడారు. ఆజాద్‌పై దాడి వెనుక ఆధిపత్య కులోన్మాదులే ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. నాయకులు సంజీవ్ ససానే, కాంబ్లీ మధు, అశోక్ భాగ్యవన్, సంజీవ్, అజయ్ పాల్గొన్నారు.

కాల్పుల ఘటనను ఖండిస్తున్నాం..

నిజామాబాద్‌నాగారం: చంద్రశేఖర్ ఆజాద్‌పై ఉత్తరప్రదేశ్ జరిగిన కాల్పుల ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ టీఎస్ కోర్ కమిటీ సభ్యులు రేణికుంట నాంపల్లి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు.

పోడు పట్టాలు అందరికి ఇవ్వాలి



ధర్పల్లి: పోడు పట్టాల జాబితాలో తమ పేర్లు లేవని, మాకు కూడా పట్టాలు ఇవ్వాలని డీబీ తండావాసులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కోరారు. మండలంలోని డీబీ తండావాసులు గురువారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్టీసీ ఛైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిశారు. పోడు పట్టాల కోసం 370 మంది అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే, 63 మంది పేర్లు జాబితాలో వచ్చాయని, తమ పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్పందించి కలెక్టర్‌కు ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. సర్పంచ్ నరేందర్, ఎంపీటీసీ స్వామి, తండావాసులు తదితరులు ఉన్నారు.

సాయిచంద్‌కు ఘన నివాళి



ఇందల్వాయి: తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచంద్ గుండెపోటుతో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. దీంతో గురువారం ఆయన చిత్రపటానికి ఇందల్వాయి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించారు. ఎంపీపీ రమేష్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, నాయకులు కుమార్, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

నగరంలో పోలీసుల బందోబస్తు



ఖలీల్‌వాడి: నగరంలో గురువారం బక్రీద్, తొలిఏకాదశి పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోస్తు నిర్వహించారు. బందోబస్తు ఏర్పాట్లను ఏసీపీ కిరణ్‌కుమార్ పర్యవేక్షించారు. ఈ బందోబస్తులో ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు, ఎస్సైలు సందీప్, శ్రావణ్ కుమార్, పూర్ణేశ్వర్, సాయికుమార్ గౌడ్, సాయినాథ్‌లు ఉన్నారు.

వంద పడకలుగా ధర్పల్లి ఆసుపత్రి



ధర్పల్లిలోని సీహెచ్‌సీ ఆస్పత్రి

- సదుపాయాల కల్పనకు రూ.33.15 కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ధర్పల్లి: ధర్పల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) రూపురేఖలు మారనున్నాయి. 30 పడకలు ఉన్న ఈ ఆస్పత్రి వైద్య విధాన పరిషత్ పరిధిలోకి వెళ్లడంతో 100 పడకల ఆస్పత్రిగా దీనిని అభివృద్ధి చేయనున్నారు. ఈమేరకు ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి పనులు నిమిత్తం రూ.33.15కోట్ల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.

మరింత నాణ్యమైన వైద్యం..

ధర్పల్లి సీహెచ్‌సీ వంద పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చెందడంతో ధర్పల్లి, సిరికొండ మండలాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇది పూర్తయితే అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించి నిపుణులైన వైద్యులతో గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించనున్నారు. ధర్పల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 30 పడకల నుంచి 100 పడకలగా మారుస్తానని టీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గతంలో ధర్పల్లి ప్రజలకు మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆస్పత్రి సమస్యను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన అనుమతులను ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు



30 పడకలుగా ఉన్న ధర్పల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద పడకలుగా రాష్ట్ర ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేయడంతో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. అన్ని రకాల వైద్యులు ఆస్పత్రిలో ఉండడంతో నిరుపేదలలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లకుండా ఆర్థిక భారాన్ని తగ్గించుకోవచ్చు.

–రఘువీర్ గౌడ్, మెడికల్ ఆఫీసర్, ధర్పల్లి

ప్రజలపై భారం పడకుండా..



ప్రభుత్వం అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలపై భారం పడకుండా చర్యలు చేపడుతున్నారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కృషితో ధర్పల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చాలా సంతోషకరం. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పీటీసీ జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

– సారిక హనుమంతు రెడ్డి, ఎంపీపీ, ధర్పల్లి

తప్పంటే బహిరంగ చర్చకు పిలవండి



విలేకరులతో మాట్లాడుతున్న మోహన్

వేల్పూర్: భట్టాపూర్ క్వారీ విషయంలో అన్ని ఆధారాలతో సహా నిరూపించామని, ఏదైనా తప్పు ఉంటే బహిరంగ చర్చకు పిలవాలని బీజేపీ బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మల్కనగారి మోహన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రిపై ఆరోపణలు తప్పు అయితే అదే క్వారీలో మీ ఆధ్వర్యంలో అఖిలపక్షాన్ని, సంబంధించిన అధికారులని పిలిచి నిరూపించుకోవాలని కోరారు. మీరు కమీషన్లు తీసుకోకపోతే వేల్పూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లో నాణ్యత లోపం ఉన్నదని మా ఎంపీ సందర్శించడానికి వస్తే ఎందుకు అడ్డుకున్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. త్వరలోనే బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్తారు. పార్టీ మండల అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి, నర్సారెడ్డి, సీనియర్ నాయకులు పన్నల రాజేశ్వర్, యాల్ల రమేష్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సచిన్ తదితరులు ఉన్నారు.

రెంజల్(బోధన్): మండలంలోని నీలా గ్రామంలో బీజేపీ నాయకులు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. తమిళనాడు నుండి వచ్చిన ఆర్‌కే మనివన్నన్, రాష్ట్ర నాయకుడు వడ్డి మోహన్‌రెడ్డిల అద్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యోగేశ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,500	వెండి (కిలో)	73,500
22 క్యారెట్స్	55,777		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	64	90	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	100	130
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	18	35
బీర్నీసు	100	130	గోబిగడ్డ	15	30
కాకరకాయ	50	70	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	50	70
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	35	60
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	50	70
పుదీనా	70	100	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	50	75			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సామజవరగమన-10.50 ఎస్‌పీవై(తెలుగు)-1.30,7.30,10.30 నారాయణ అండ్ కం-4.30
స్క్రీన్-2	ఈ నగరానికి ఏమైంది -10.30 సామజవరగమన-1.20 తొలిప్రేమ(తెలుగు)-4.30 మాయపేటిక-7.40 ఇండియానా జోన్స్(ఇం) - 10.45
స్క్రీన్-3	సత్యప్రేమ్‌కీ కథ (హిందీ) - 10.35, 1.35, 4.30, 10.20 సామజవరగమన-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆదిపురుష్(తెలుగు)3డీ- 12.00 6.40 ఎస్‌పీవై(తెలుగు)- 3.45 10.25
స్క్రీన్-2	సత్యప్రేమ్‌కీ కథ(హిందీ)- 12.00 3.10 6.20 9.30
స్క్రీన్-3	సామజవరగమన(తెలుగు)-1.10 7.10 మాయపేటిక(తెలుగు)-4.10 నారాయణ అండ్ కం(తెలుగు)-10.10
స్క్రీన్-4	ఇండియానా జోన్స్(ఇంగ్లీష్)- 12.40 4.00 10.00 లవ్ యు రామ్(తెలుగు)-7.20
దేవి	ఎస్‌పీవై(తెలుగు)
నటరాజ్	సామజవరగమన
లలితామహల్	తొలిప్రేమ -11.15 , 2.15 ఈ నగరానికి ఏమైంది - 6.15 9.15
విజయ్	ఆది పురుష్ (తెలుగు)

ఘనంగా బక్రీద్ వేడుకలు



డిచ్‌పల్లి ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



సిరికొండ మండల కేంద్రంలో..

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపటు ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో గల ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా ముస్లిం మత పెద్దలు సందేశాన్నిస్తూ.. బక్రీద్ త్యాగానికి ప్రతీక అని అన్నారు. అనంతరం వారు ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

– డిచ్‌పల్లి/సిరికొండ/నిజామాబాద్ సిటీ/మోపాల్(నిజామాబాద్‌రూరల్)



ఖిల్లా ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు





మోపాల్‌లో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు



ఖిల్లా ఈద్గా వద్ద ప్రార్థన చేస్తున్న ఓ చిన్నారి